GENERAL జనరల్ NEWS
బుధవారం,
జూలై 10, 2024
క్విక్ టుడే
3

GENERAL NEWS జనరల్
బుధవారం, జూలై 10, 2024
క్విక్ టుడే
3

## ఆషాడ మాస బోనాల
# ఉత్సవాలకు ముస్తాబు

**బూడిదగడ్డలోని శ్రీశ్రీశ్రీ మహంకాళి అమ్మవారి దేవాలయం అలంకరణ**



**భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో, జులై 9, (క్విక్ టుడే):** కొత్తగూడెం మున్సిపల్ పరిధిలోని బూడిదగడ్డ సమీపంలో ఉన్న శ్రీశ్రీశ్రీ మహంకాళి అమ్మవారి దేవాలయం ఆషాడ మాస బోనాల జాతర ఉత్సవాలకు ముస్తాబయింది. ఈనెల 24వ తేదీ నుండి 28వ తేదీ వరకు జరిగే ఆషాడ మాస బోనాల ఉత్సవాలకు ఏర్పాట్లు జరుగుతున్నాయి. శ్రీ శ్రీ శ్రీ మహంకాళి అమ్మవారు ఆలయం 1963వ సంవత్సరములో స్థాపించబడింది. 1995 సంవత్సరము నుండి శ్రీ నరేంద్ర భవాని స్వామి ఆధ్వర్యంలో అమ్మవారి దేవాలయాన్ని సుందరంగా మార్చి అభివృద్ధి పథంలో ముందుకు నడుస్తుంది. భక్తుల సహకారంతో ప్రతి సంవత్సరం ఆషాడ మాస బోనాల జాతర మహోత్స కార్యక్రమాన్ని 29 సంవత్సరాలుగా కొనసాగుతుండడం వల్ల భక్తుల పాలిట కొంగుబంగారమై కోరిన కోర్కెలు తీర్చే కల్పవల్లిగా శ్రీశ్రీశ్రీ మహంకాళి అమ్మవారి దేవాలయం వెలుగొందుతుంది. అమ్మ దయతో ప్రతి ఏడాది అత్యంత వైభవముగా బోనాల జాతర జరుగుతుంటుందని భక్తులు పేర్కొనడం గమనార్హం. ఉత్సవాల సమయంలో భక్తులు అధికసంఖ్యలో పాల్గొని తీర్థప్రాసాదాలు స్వీకరించి అమ్మవారి ఆశీస్సులు పొందుతారని ఆలయ నిర్వాహకులు తెలిపారు. ఈ ఏడాది కూడా జరిగే బోనాల జాతర ఉత్సవాలను జయప్రదం చేయాలని నిర్వాహకులు భక్తులకు విజ్ఞప్తి చేస్తున్నారు.

## వంతెన పనులు
# త్వరితగతిన పూర్తి చేయాలి

**వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు**



**భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో, జులై 9, (క్విక్ టుడే):** వంతెన పనులను త్వరితగతిన పూర్తి అందుబాటులోకి తేవాలని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరావు సంబంధించిన అధికారులను ఆదేశించారు. మంగళవారం మంత్రి తుమ్మల నాగేశ్వరరావు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చంద్రుగొండ మండలం ఎర్రగుంట గ్రామం వద్ద సీతారామ ఎత్తిపోతల పథకం 76 కిలోమీటర్ వద్ద నిర్మించుచున్న వంతెన పనులను తనిఖీ చేశారు. ఈ వంతెన స్లాబ్ పనులను ఈనెల 25 కల్లా పూర్తిచేయాలని వర్షా బావ పరిస్థితుల వలన పనులకు ఆటంకం కలిగిన నీటి ప్రవాహానికి ఆటంకం కలగకుండా ప్రత్యామ్నాయ మార్గాలు ఏర్పాటు చేయాలని ఆయన తెలిపారు. జాతీయ రహదారి(ఎన్ హెచ్-30) ఇబ్రహీంపట్నం నుంచి జగదల్పూర్ వరకు వెళ్లే రహదారిలో ఈ వంతెన పనులు చేపట్టినట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఎస్ఐని సన్మానించిన విలేకరులు



**గుండాల, క్విక్ టుడే :** గుండాల మండల ఎస్ఐ బదిలీపై వెళ్తున్న ఎస్ఐ యాకన్నకు పోలీస్ స్టేషన్ లో ఘనంగా సన్మానం చేసిన గుండాల మండల విలేకరులు రెండు సంవత్సరాల పాటు విధులు నిర్వహించి బదిలీపై వెళ్తున్న ఎస్సై యాకన్నను మండల విలేకరులు సోమవారం సన్మానం నిర్వహించారు .ఈసందర్భంగా ఆయనను %జీఖ% మండల అధ్యక్షులు సురారపు నరేష్ ప్రెస్ క్లబ్ అధ్యక్షులు సిరిపురం దశరథ సూర్య పత్రిక విలేకరి దాసగాని చంద్రయ్య వుదయం విలేకరి హరికృష్ణ, శాలువాలు తో సన్మానించి సత్కరించారు. అదేవిధంగా వివిధ గ్రామాల నాయకులు శాలువలతో సన్మానం చేశారు. ఈ సందర్భంగా రెండు సంవత్సరాల పాటు గుండాల మండల ప్రజలకు ఆయన చేసిన సేవలను పలువురు కొనియాడారు ఈ కార్యక్రమంలో గుండాల మండలం పోలీస్ స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

# దివ్యాంగుల సంక్షేమ సంఘం మండల ఉపాధ్యక్షున్ని పరామర్శించిన నాయకులు

**గుండాల, క్వుక్ టుడే :** గుండాల రోడ్డు ప్రమాదంలో ఇటీవల గాయపడిన సదా మీ సేవ దివ్యాంగుల సంక్షేమ సంఘం మండల ఉపాధ్యక్షుడు ఇమ్మడి నటరాజ్ ని గుండాల మండలం దివ్యాంగుల మండల కమిటీ సోమవారం పరామర్శించారు. ఈ సందర్భంగా వారు ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు త్వరగా కోలుకోవాలని భగవంతుని వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు నరసింహ, మధు, మహేందర్, కొండయ్య తదితరులు పాల్గొన్నారు.

## సింగరేణిపై కేంద్రం కుట్రలను
# ఉద్యమాల ద్వారా తిప్పికొట్టాలి

- ప్రతిఘటన ఉద్యమాలతో సింగరేణిని పరిరక్షించుకుంటాం
- బొగ్గు బ్లాకుల వేలం ప్రక్రియను కేంద్రం విరమించుకోవాలి
- కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు
- దీక్షల శిబిరాన్ని సందర్శించి సంఘీభావం తెలిపిన ఎమ్మెల్యే



**భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో, జులై 9, (క్విక్ టుడే):** చట్టసభలో ఉన్న మందబలంతో కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం అడ్డగోలు నిర్ణయాలు చట్టాలను తీసుకువస్తూ ప్రభుత్వ రంగ సంస్థలను కారు చౌకగా ప్రైవేటీకు దారాదత్తం చేస్తోందని అందులో భాగంగానే తెలంగాణలోని సింగరేణి సంస్థను దశలవారీగా నిర్వీర్యం చేసేందుకు కుట్ర చేస్తోందని ఈ చర్యలను ప్రతిఘటన ఉద్యమాల ద్వారా తిప్పికొట్టాలని కొత్తగూడెం శాసనసభ సభ్యులు సింగరేణి గుర్తింపు సంఘం గౌరవ అధ్యక్షులు సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు అన్నారు. బొగ్గు బ్లాకులను వేలం వేసేందుకు కేంద్రం తీసుకున్న నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ సింగరేణి ప్రధాన కార్యాలయం ఎదుట గుర్తింపు సంఘం సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ చేపట్టిన మూడో రోజు రిలే నిరాహార దీక్ష శిబిరాన్ని మంగళవారం కూనంనేని సందర్శించి సిపిఐ రాష్ట్ర సమితి పక్షాన సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా కూనంనేని మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం తెలంగాణపై కుట్రపూరితంగా వ్యవహరిస్తోందని దశలవారీగా సింగరేణి సంస్థను నిర్వీర్యం చేసి బొగ్గు బ్లాకులను కార్పొరేట్ సంస్థలకు అదానీ అంబానీ లాంటి కుబేరులకు కట్టబెట్టే చర్యలకు పాల్పడుతోందని ఆరోపించారు. ఇప్పటికే అనేక ప్రభుత్వ రంగ సంస్థలను కార్పొరేట్ సంస్థలకు తాకట్టుపెట్టిని కేంద్రం మరో అడుగు ముందుకువేసి తెలంగాణకు మణిహారంగా ఉన్న సింగరేణిని లేకుండా చేసే చర్యలకు పూనుకుందన్నారు. తెలంగాణలోని బొగ్గు బ్లాకుల ప్రైవేటీకరిస్తే కోల్బెల్ట్ ప్రాంతాల భవిష్యత్తు ప్రశ్నర్థకంగా మారుతుందని హెచ్చరించారు. ప్రజలు అప్రమత్తమై కేంద్రం చర్యలకు వ్యతిరేకంగా పోరాడాలని పిలుపునిచ్చారు. వేలం ప్రక్రియని కేంద్రం విరమించుకొని తెలంగాణ బొగ్గు బ్లాకులను సింగరేణికి అప్పగించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో దమ్మాలపాటి శేషయ్య, జి.వీరాస్వామి, వంగ వెంకట్, కిష్టాఫర్, కత్తెర్ల రాములు, సందెబోయిన శ్రీనివాస్, కంచర్ల జమలయ్య, సురేందర్, పి చంద్రయ్య, ఆరె.రాజు, అంకం రాజయ్య, కె కుమార్ రావు, గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.



# ఉద్యోగాల పేరుతో మోసం

- మోసగాళ్ల నుండి రూ.1,47,14,000 నగదు
- 04 తులాల బంగారు ఆభరణాలు
- ఒక రాయల్ ఎన్ఫీల్డ్ బైక్ స్వాధీనం
- ఘరానా ముఠా వివరాలను వెల్లడించిన జిల్లా ఎస్పీ రోహిత్ రాజు



**భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో, జులై 9, (క్విక్ టుడే):** ఉద్యోగాల పేరుతో అమాయక నిరుద్యోగులను మోసం చేసిన ముఠాపై ఉక్కుపాదం మోపడం జరిగిందని ఈ విషయంలో గతంలో కొంతమందిని అరెస్టు చేయడంతో పాటుగా తాజాగా మరొకరిని అరెస్టు చేసినట్లు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్పీ రోహిత్ రాజు తెలిపారు. నిరుద్యోగులను ముఠా ఏ విధంగా మోసం చేశారన్నదానిపై మంగళవారం ఎస్పీ కార్యాలయంలో జిల్లా ఎస్పీ విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి అట్టి వివరాలను వెల్లడించడం జరిగింది. గత సంవత్సరం మే నెలలో భాదితుల ఫిర్యాదు మేరకు చుంచుపల్లి పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టడం జరిగిందన్నారు. 60 మంది అమాయకులైన నిరుద్యోగుల నుండి దాసు హరి కిషన్, గుండా వినోద్ కుమార్, ఉపేంద్ర నాయుడు తాజాగా అరెస్ట్ అయిన నిందితురాలు దాసు హారికతో పాటు కొంతమంది కలిసి 2018 సంవత్సరం నుండి సింగరేణిలో జూనియర్ అసిస్టెంట్, క్లర్క్ డిపెండెంట్ జాబ్స్ గ్రూప్-2లో ఏ సి టి ఓ ఎస్ ప్రభుత్వ ఉద్యోగుల బదిలీలు చేపిస్తామని మాయమాటలు చెప్పి మోసాలకు పాల్పడినట్లుగా పేర్కొన్నారు. ఉద్యోగాలు ఇప్పిస్తామని మాయమాటలు చెప్పి నిరుద్యోగుల వద్ద డబ్బులు వసూలు చేసిన ఈ నిందితులపై జిల్లాలోని పలు పోలీస్ స్టేషన్లలో కేసులు నమోదైనట్లుగా తెలిపారు. నిరుద్యోగుల నుంచి ముఠా సుమారు రూ.4,08,00,000(అక్షరాల నాలుగు కోట్ల ఎనిమిది లక్షలు) వసూలు చేసినట్లు తేలిందన్నారు. ఈ కేసుకు సంబంధించి మొత్తం 13 మంది నిందితులను గుర్తించి ఇప్పటివరకు పదిమందిని అరెస్టు చేయడం జరిగిందని చెప్పారు.

ఇట్టి కేసులో అరెస్టు అయిన నిందితుల వద్ద నుండి ఇప్పటివరకు రూ.1,47,14,000 నగదుతో పాటు 04 తులాల బంగారు ఆభరణాలు ఒక రాయల్ ఎన్ఫీల్డ్ బైక్ ను స్వాదీనం చేసుకోవడం జరిగిందని తెలిపారు. అట్టి చీటింగ్ చేసి సంపాదించిన డబ్బుల ద్వారా నిందితులు కొనుగోలు చేసిన సుమారు 92.5 తులాల బంగారు ఆభరణాలను బ్యాంకులో తాకట్టు పెట్టి లోన్ తీసుకున్నట్లు నిందితులు తెలిపినట్లుగా ఎస్పీ వివరించారు. వాటిని కూడా వీలైనంత త్వరగా చట్ట ప్రకారం స్వాదిన పరచుకోవడం జరుగుతుందన్నారు. ఇంకా ఈ కేసులో పరారీలో ఉన్న ముగ్గురు నిందితులు రూహత్ బేగ్, ఉపేందర్ నాయుడు, రవిరాజ్ లను కూడా త్వరలోనే పట్టుకోవడం జరుగుతుందని చెప్పారు. ఇట్టి కేసులో నిందితులను పట్టుకుని విచారణ చేపట్టి బాధితులకు న్యాయం జరిగేలా వ్యవహరించిన కొత్తగూడెం డిఎస్పీ రెహమాన్, చుంచుపల్లి సీఐ వెంకటేశ్వర్లు, ఎస్సై ప్రవీణ్ తో పాటు సిబ్బందిని కూడా ఈ సందర్భంగా అభినందిస్తున్నట్లుగా ఎస్పీ పేర్కొన్నారు. నిరుద్యోగుల అమాయకత్వాన్ని ఆసరాగా చేసుకుని ఇలాంటి వాళ్ళు చాలామంది ఉద్యోగాలు ఇప్పిస్తామని మోసం చేస్తూ సమాజంలో తిరుగుతున్నారని అలాంటి వారి పట్ల అప్రమత్తంగా ఉండాలని విజ్ఞప్తి చేస్తున్నామని తెలిపారు. ఈ విధంగా ఉద్యోగాల పేరుతో మోసం చేసే వారి సమాచారం తెలిస్తే వెంటనే పోలీసు వారికి సమాచారం అందించాలని కూడా విజ్ఞప్తి చేస్తున్నట్లుగా ఎస్పి రోహిత్ రాజు తెలిపారు.


## వనమహోత్సవంపై
# సీఈవో వీడియో కాన్ఫరెన్స్






**మేడ్చల్ కలెక్టరేట్, (క్విక్ టుడే న్యూస్ ) :** హైదరాబాద్ నుండి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి వనమహోత్సవం, మహిళ శక్తి క్యాంటీన్స్, ప్రజా పాలన సేవా కేంద్రాలు, అమ్మ ఆదర్శ. వ్యవసాయం , హెల్త్, ధరణి , ఉద్యోగుల బదిలీలు, తదితర అంశాలపై రాష్ట్రం లోని అన్ని జిల్లాల కలెక్టర్లుతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు, మంగళవారం వీడియో కాన్ఫరెన్స్ సమావేశ మందిరం నుండి జిల్లా కలెక్టర్ గౌతమ్,అదనపు కలెక్టర్లు విజేందర్ రెడ్డితో కలిసి పాల్గొన్నారు, క్షేత్రస్థాయిలో వన మహోత్సవం, ప్లాంటేషన్ మహిళా శక్తి క్యాంటీన్, వ్యవసాయం, సీజనల్ వ్యాధులు, అమ్మ ఆదర్శ పాఠశాలలు, ధరణి, పారదర్శకంగా బదిలీలు, తదితర అంశాలపై తీసుకోవలసిన చర్యల గురించి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి కలెక్టర్లకు దిశా నిర్దేశం చేశారు, ఈ వీడియో కాన్ఫరెన్స్ అనంతరం సంబంధిత అధికారులతో జిల్లా కలెక్టర్ గౌతమ్ మాట్లాడుతూ సంబంధిత అధికారులకు వారి వారి సంబంధించిన అంశాలలో ఎలాంటి జాప్యం లేకుండా చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశించారు, ఈ వీడియో కాన్ఫరెన్స్ లో డి ఆర్ ఓ హరిప్రియ, డిఆర్ డి ఎ సాంబశివరావు,డీపీఓ వెంకయ్య జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి రఘునాథ స్వామి, సంబధిత జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# సీతారామ ప్రాజెక్టు ద్వారా పుష్కలంగా రైతులకు సాగునీరు




**10 లక్షల ఎకరాలకు అందించడమే లక్ష్యం**

**కొద్దిపాటి ఉన్న పెండింగ్ పండ్లు పూర్తి చేస్తాం**

**చైనా టెక్నాలజీ తో పంప్ హౌస్ ఏర్పాటు**

**అక్కడ ఇంజనీర్లను పిలిపించి ట్రయల్ రన్ చేపిస్తాం**

**ముఖ్యమంత్రి చేతుల మీదుగా పథకాన్ని ప్రారంభిస్తాం**

**పూసగూడెం పంప్ హౌస్ ను పరిశీలించిన వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు**

**భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో, జూలై 9(క్విక్ టుడే):** పది లక్షల ఎకరాలకు సాగునీరు అందించడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని వ్యవసాయ సహకార మార్కెటింగ్ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. సీతారామ ఎత్తిపోతల పథకంలో భాగంగా ములకలపల్లి మండలం పూసగూడెం పంప్ హౌస్ ను మంగళవారం వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అశ్వరావుపేట శాసనసభ్యులు జారే ఆదినారాయణ జిల్లా కలెక్టర్ జితేష్ పాటిల్ జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్ ఐటీడీఏ పీవో రాహుల్ తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా అధికారులు పంపు హౌస్ లో చేపట్టిన పనుల వివరాలను మ్యాప్ ద్వారా మంత్రికి వివరించారు. ట్రైలర్ కు సిద్ధంగా ఉన్న మోటార్లను మంత్రి పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పంపు హౌస్ లో ఏర్పాటు చేసిన మోటర్లు చైనా షాంగై కంపెనీ రూపొందించినవని చైనా నుండి ఆ కంపెనీ ఇంజనీర్లు రావాల్సి ఉందని వచ్చిన అనంతరం పంప్ హౌస్ యొక్క ట్రైలర్ నిర్వహిస్తామని తెలిపారు. అతి త్వరలో చైనా ఇంజనీర్లు రావడానికి భారత ప్రభుత్వం చైనా ప్రభుత్వంతో సంప్రదింపులు జరుగుతున్నదని తెలిపారు. పంపు హౌస్ లో ఇరిగేషన్ ఎలక్ట్రికల్ పనులు అన్ని పూర్తి అయినవి తెలిపారు. మోటర్లు చైనావి అయినందువలన వారి ఇంజనీర్ ల సమక్షంలో ట్రయల్ రన్ పూర్తి చేసుకొని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా ఆగస్టు నెలలో ప్రారంభానికి ప్రయత్నిస్తున్నామని దీంతో గోదావరి జలాలను ఏన్కూరు లింకు కెనాల్ ద్వారా వైరా రిజర్వాయర్ కు తరలించడం అనేది రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి కోరిక అని ఆయన అన్నారు. కృష్ణా జలాలు అనుకున్న సమయంలో శ్రీశైలం నాగార్జునసాగర్ కు రాకపోయినా వైరా ప్రాజెక్టు సాగర్ ప్రాజెక్ట్ చుట్టూ ఉన్న ఆయకట్టుతోపాటు మధ్యలో ఉన్న లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టులన్నింటికీ గోదావరి జలాలను పంపించాలనేది రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన ఉద్దేశం అని తెలిపారు. ఈ పంప్ హౌస్ లో పంపులు బిగించి నాలుగు సంవత్సరాలు పూర్తయినందువలన ఈ సంవత్సరం తప్పనిసరిగా ట్రయల్ రన్ పూర్తి చేయకపోతే పంపులకు కూడా ప్రమాదం ఉన్నదని నిపుణులు సూచించారని తెలిపారు. ట్రైలర్ త్వరితగతిన పూర్తి చేసేందుకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని తెలిపారు. జూలూరుపాడు టర్నల్ పూర్తి అయ్యే లోపు గోదావరి జలాలను వాడుకుంటూ పంప్ హౌస్ లను వినియోగంలోకి తీసుకురావాలని అలాగే ఈ పంపులు చెడిపోకుండా చూసుకునే బాధ్యత కూడా రాష్ట్ర ప్రభుత్వం మీద ఉన్నదని ఆయన తెలిపారు. ఏన్కూరు టర్నల్ లింక్ కెనాల్ ను అత్యవసర ప్రాతిపదిక పైన ముఖ్యమంత్రి అనుమతితో ఈ నెలలో పూర్తి చేయబోతున్నామని తెలిపారు. టర్నల్ వరకు 104 కిలోమీటర్ల కెనాల్ ను 97 శాతం పూర్తి అయిందని కేవలం మూడు శాతం లైనింగ్ పనులు మాత్రమే పెండింగ్లో ఉన్నాయని అవి కూడా ఈ సీజన్ తర్వాత పూర్తి చేస్తామని తెలిపారు. గోదావరి జలాలతో ఈ మూడు పంప్ హౌస్ లను వినియోగించుకోవడంతో పాటు నాగార్జునసాగర్ ఆయకట్టుకి మీడియం ప్రాజెక్టులు అయినా వైరా లంక సాగర్ కు ఈ సంవత్సరం గోదావరి జలాలను తరలిస్తామని తెలిపారు. వచ్చే సీజన్ నాటికి యాతలకుంట టర్నల్ పనులు పూర్తి చేసి సత్తుపల్లి నియోజకవర్గంలో పాటు అశ్వరావుపేట నియోజకవర్గానికి కూడా నీరు అందిస్తామని తెలిపారు. 7800 కోట్ల రూపాయల ఖర్చుతో పంప్ హౌస్ నిర్మాణం చేపట్టామని వీటిని వినియోగంలోనికి తేవడంతో పాటు జూలూరుపాడు టర్నల్ పనులు పూర్తి చేసి గోదావరి జలాలను పాలేరుకు చేరుస్తామని తెలిపారు. అక్కడ మున్నేరు మీద ఆకేరు మీద టర్నల్ పనులు కూడా జరుగుతున్నాయని తెలిపారు. అత్యవసరం అయినా జూలూరుపాడు టర్నల్ పనులు పూర్తి చేయాలని, పది కిలోమీటర్ల ఫారెస్ట్ అనుమతి తెచ్చుకోవాలని ఆయన తెలిపారు. ఆనాడు 13,500 కోట్లతో పనులు మొదలు పెట్టామని ఇప్పటివరకు 7800 కోట్లు ఖర్చు చేశామని మంత్రి తెలిపారు. భవిష్యత్తులో ఈ పంప్ హౌస్ లను వినియోగించుకొని ఖమ్మం జిల్లాలో సుమారు 7 లక్షల ఎకరాలకు నాగార్జునసాగర్ ఆయకట్టు 3 లక్షల ఎకరాలకు మొత్తం 10 లక్షల ఎకరాలకు సాగునీరు అందించటమే తన తపనని అంతేకాకుండా ప్రజల కోరిక అని మంత్రి తెలిపారు.





**ఇల్లందుకు కూడా నిరందిస్తాం..**

ఇల్లందు నియోజకవర్గానికి కూడా గోళ్ళ పాడు నుంచి నీరు అందించడం సాధ్యం కాలేదని అటవీ అనుమతులు లభించకపోవడం వలన సాధ్యపడలేదని తెలిపారు. ప్రత్యేక శ్రద్ధ తీసుకొని గోదావరి జలాలను ఇల్లందు నియోజకవర్గానికి తరలిస్తామని ఆయన అన్నారు. గోదావరిపై భాగంలో ఉన్నటువంటి ప్రగల్లపల్లి ఎత్తిపోతల పథకం ద్వారా భద్రాచలం నియోజకవర్గానికి తాలిపేరు ప్రాజెక్టు ఉన్నప్పటికీ దుమ్ముగూడెం మండలంలోని 30 వేల ఎకరాలకు నీరు అందించే అవకాశం ఉన్నదని దీనిని ముఖ్యమంత్రి దృష్టికి తీసుకు వెళ్లడం జరిగిందని తెలిపారు. దీని ద్వారా అన్ని నియోజకవర్గాలకు నియోజకవర్గానికి కొత్తగా లక్ష ఎకరాల చొప్పున సేద్యం లోనికి వచ్చే అవకాశం ఉంటుందని తెలిపారు. తాగునీటి పథకానికి కూడా వైరా ప్రాజెక్టు, పాలేరు ప్రాజెక్టు ఉన్నందువల్ల సాగర్ నీరు రాకపోయినా గోదావరి జలాలతో త్రాగునీరు సాగునీరు ఆ గోదావరి తల్లి ద్వారా తీర్చుకునే అవకాశం ఉందని తెలిపారు. ఇంజనీర్ పెద్దారెడ్డి ఆధ్వర్యంలో ఈనెల లోనే ఈ మూడు పంప్ హౌస్ ల ట్రయల్ రన్ పూర్తి చేస్తామని దీని కోసం రాత్రింబవళ్లు శ్రమిస్తున్న అధికారులను అభినందిస్తున్నట్లు మంత్రి తుమ్మల పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నీటిపారుదల శాఖ చీఫ్ ఇంజనీర్ ఏ.శ్రీనివాస్ రెడ్డి, సూపరింటెండెంట్ ఇంజనీర్ ఎస్ శ్రీనివాస్ రెడ్డి, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కే సురేష్ కుమార్ ఇతర ఇంజనీరింగ్ విభాగపు సిబ్బంది పాల్గొన్నారు.

## గుండాల - నూనెగూడెం వాగుపై హైలెవెల్ బ్రిడ్జి నిర్మించాలి

**సిపిఎం గుండాల మండల కార్యదర్శి మద్దెపురం రాజు డిమాండ్**



**గుండాల, క్విక్ టుడే :** గుండాల నూనెగూడెం గ్రామాల మధ్య ఉన్న వాగుపై హైలెవెల్ బ్రిడ్జి నిర్మిస్తామని ప్రజలకిచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని సిపిఎం గుండాల మండల కార్యదర్శి మద్దెపురం రాజు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం సిపిఎం పోరుయాత్రలో భాగంగా ధ్వంసమైన బ్రిడ్జిని సిపియం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో పరిశీలించి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా మద్దెపురం రాజు మాట్లాడుతూ 2023 జూలై 18 నుండి 28 వరకు సుమారుగా పది రోజుల పాటు కురిసిన భారీ వర్షాలు,వరదల వల్ల బ్రిడ్జికి గండి పడిన సంధర్భంలో ప్రజా పోరాటాల ఫలితంగా అప్పటి ప్రభుత్వం తాత్కాలిక మరమ్మతు పనులు చేసి వదిలివేసిందని వివరించారు. ప్రతియేటా వర్షాకాలంలో వాగు ప్రవహిస్తున్న సమయంలో రైతులు,మహిళలు,కూలీలు,విద్యార్థులు ప్రాణాలను అరిచేతిలో పెట్టుకొని వాగు దాటాల్సిన పరిస్థితి దాపురించిందని ఆవేదన వ్యక్తం చేశారు. గుండాల మండల వివిధ కార్యాలయాల్లో పనిచేసే అధికారులు సైతం ఈ రోడ్డున వెళ్తున్నప్పటికీ కనీస స్పందన కరువైందని అన్నారు. గత సంవత్సరం 2022 జూలైలో కురిసిన వర్షాల వల్ల ఈ బ్రిడ్జి పూర్తిగా ధ్వంసం అయిన సంధర్భంలో కొత్త బ్రిడ్డి నిర్మించాలని రెండు గ్రామాల రైతులు రెండున్నర గంటలు రాస్తారోకో చేయగా స్థానిక గుండాల పోలీసులు రాస్తారోకో విరమింప చేశారని, బ్రిడ్జి నుండి ప్రదర్శనగా మండల పరిషత్ వరకు వెళ్లి స్థానిక ఎంపీపీ,ఎంపీడీవో గార్లకు వినతిపత్రం అందజేయగా బ్రిడ్జికి నిధులు మంజూరయ్యాయని వెంటనే పనులు ప్రారంభిస్తామని అప్పటి బిఆర్ఎస్ ప్రజాప్రతినిధులు హామీ ఇచ్చారని గుర్తు చేశారు.మూడు సంవత్సరాలు దాటినా పనులు ప్రారంభించలేదని తెలిపారు.గత సంవత్సరం సుద్దాల గ్రామ పర్యటనలో గుండాల మండలాన్ని దత్తత తీసుకుంటానని మాజీ గ్రామీణ అభివృద్ధి శాఖ మంత్రివర్యులు ఎర్రబెల్లి దయాకర్ రావు చేసిన ప్రకటనతో ఈ ప్రాంతానికి ఒరిగిందేమి లేదన్నారు.ఎన్నికల్లో గెలిపిస్తే బ్రిడ్జి నిర్మాణ పనులు ప్రారంభిస్తామని ప్రజలకు ఇచ్చిన హామీలో భాగంగా ప్రస్తుత రాష్ట్ర ప్రభుత్వ విప్ స్థానిక ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య వెంటనే గుండాల నూనెగూడెం గ్రామాల మధ్య ఉన్న వాగుపై హైలెవెల్ బ్రిడ్జి నిర్మాణ పనులు త్వరితగతిన ప్రారంభించాలని లేని యెడల ప్రజలను సమీకరించి పెద్ద ఎత్తున పోరాట కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపియం పార్టీ జిల్లా కార్యదర్శి ఎం డి జహాంగీర్, కార్యదర్శి వర్గ సభ్యులు మాటూరి బాలరాజు, దాసరి పాండు, రైతు సంఘం నాయకులు పైల్ల యాదిరెడ్డి, పోతరబోయిన సత్యనారాయణ, ఎండి ఖలీల్, బాలయ్య,యాకన్న,లింగయ్య, సోమయ్య పాల్గొన్నారు.



## పొదెం సేవలను గుర్తించిన కాంగ్రెస్ ప్రభుత్వం

**- వీరయ్యకు అటవీ శాఖ కార్పొరేషన్ చైర్మన్ గా పదవి ఇవ్వడం హర్షణీయం**

**- పినపాక మండల కాంగ్రెస్ అధ్యక్షులు గొడిశాల రామనాధం**

**- పినపాక కాంగ్రెస్ ఆధ్వర్యంలో సంబరాలు**

**పినపాక/భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో, జులై 9, (క్విక్ టుడే):** పిసిసి ఉపాధ్యక్షులు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా డిసిసి అధ్యక్షులు భద్రాచలం మాజీ శాసనసభ్యులు పొదెం వీరయ్యకు కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ రాష్ట్ర అటవీ శాఖ కార్పొరేషన్ చైర్మన్ గా పదవి ఇవ్వడాన్ని హర్షం వ్యక్తం చేస్తూ పినపాక మండల కాంగ్రెస్ అధ్యక్షులు గొడిశాల రామనాధం ఆధ్వర్యంలో మంగళవారం బయ్యారం క్రాస్ రోడ్ లో విజయోత్సవాలు నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నుండి జై పోదేం వీరన్న నాయకత్వం వర్ధిల్లాలి అనే నినాదాలతో భారీ సంఖ్యలో ర్యాలీగా బయలుదేరి క్రాస్ రోడ్ జంక్షన్ లో టపాసులు కాల్చి సంబరాలు జరుపుకున్నారు. అనంతరం రామనాథం మాట్లాడుతూ నీతికి నిజాయితీకి కట్టుకున్న విలువలకు నమ్మకానికి నిలువెత్తు నిదర్శనం పోదేం వీరయ్య అని కొనియాడారు. అడవి తల్లి బిడ్డగా పేరున్న వీరన్న ఏజెన్సీలో నెలకొన్న పోడు భూముల వివాదాలు సమర్థవంతంగా పరిష్కరిస్తారనే నమ్మకంతో ముఖ్యమంత్రి ఈ నిర్ణయం తీసుకోవడం సంతోషకరమన్నారు. ఎందరో పార్టీలు మారినా ఎన్ని కుట్రలు చేసినా తల్లి లాంటి కాంగ్రెస్ పార్టీని ఎన్నటికీ వీడలేదని వీరన్న విధేయతకు మెచ్చి రాష్ట్ర అటవీశాఖ కార్పొరేషన్ చైర్మన్ గా నియమించినందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల ఉపాధ్యక్షులు కొంబత్తిని శ్రీనివాస్ రావు, జనరల్ సెక్రటరీ జక్కా వెంకటేశ్వర్లు, మండల మైనారిటీ అధ్యక్షులు షేక్ మదర్ సాహెబ్, ఎస్టీ సెల్ నాయకులు కొమరం రమేష్, యాలం బుజ్జిబాబు, రైతు కిసాన్ నాయకులు ఏలూరి వెంకట రెడ్డి, సీనియర్ నాయకులు గంగిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, తాల్లూరి కాంతారావు, వంక నరసింహ రావు, కాయం జగపతి రావ్, కొమరం వెంకటేశ్వర్లు, మునిగల వెంకటేశ్వర్లు, స్వతంత్ర రెడ్డి, చెట్టిపల్లి గంగరాజు, యువనాయకులు కొండేరు సంపత్, బోడ లక్ష్మణ్ రావ్, గిద్దె వరుణ్ తదితరులు పాల్గొన్నారు.



## పార్టీ మారలేదనే ఇండ్ల కూల్చివేతలు

**కాంగ్రెస్ పార్టీ కండువా కప్పుకోగానే తప్పులు కనిపిస్తున్నాయా?**

**విచ్ఛిన్న శక్తులు చేస్తున్న కుట్రలను అడ్డుకుని ప్రజలకు అండగా ఉంటాం**

**కాంగ్రెస్ కార్పొరేటర్లను ప్రశ్నించిన బీఆర్ఎస్ పార్టీ కార్పొరేటర్లు**



**పీర్జాదిగూడ, జూలై 9 (క్విక్ టుడే న్యూస్) :** పార్టీ మారలేదని మాపై కోపంతో పేదల ఇండ్లను కక్ష్య పూరితంగా కూల్చడం ఎంతవరకు సబబని బీఆర్ఎస్ పార్టీ కార్పొరేటర్లు ప్రశ్నించారు. పీర్జాదిగూడ బీఆర్ఎస్పార్టీ కార్యాలయంలో నగర అధ్యక్షులు బండారి రవీందర్ ఆద్వర్యంలో కార్పొరేటర్లు,నాయకులు మీడియా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పీర్జాదిగూడ పాలకవర్గం ఏర్పడి దాదాపు నాలుగున్నర సంవత్సరాలు గడుస్తుందని ఏనాడు సీలింగ్ భూమి అనని కార్పొరేటర్లు బీఆర్ఎస్ పార్టీని వీడి కాంగ్రెస్ పార్టీలోకి వెళ్లగానే అన్ని మారుతాయా అని ప్రశ్నించారు.ఆ స్థల భూస్వామి,ప్లాట్లు చేసి అమ్మింది ఇద్దరు ఇప్పుడు కాంగ్రెస్ పార్టీలోనే ఉన్నారని అమ్మిన వారే నేడు అది సీలింగ్ ల్యాండ్ అంటే దయ్యాలు వేదాలు వల్లించినట్లే అనిపిస్తుందని అన్నారు.కార్పొరేటర్లమందరం కలిసిమెలిసి అందరి ఐక్యమత్యంతో పీర్జాదిగూడ నగరాన్ని రాష్ట్రంలోనే నంబర్ వన్ తీర్చిదిద్దిన మనం అడ్డదారిన మేయర్ పీఠం కోసం పావులు కదపడం మీకు తగునా అని అన్నారు.మేయర్ కావాలని అమర్ సింగ్ పగటి కలలు కంటు డబ్బు ఉంటే ఎదైనా చేయవచ్చనే భావంతో ఉన్నాడని ఆయనకి కనీసం వాళ్ల డివిజన్ ప్రజలను గుర్తుపడుతాడా,మామ ఎత్తు జిత్తులతో మేయర్ కావచ్చనే ఊహాగానాలలో ఉన్నాడను తెలిపారు. వ్యక్తిగత తగాదాలు ఉంటె వ్యక్తిగతంగానే గా చూసుకోవాలి కానీ ప్రజల ఆస్తుల జోలికి పోవడం సిగ్గుచేటని ఇది రాజకీయ వ్యభిచారంతో సమానమన్నారు. కాంగ్రెస్ పార్టీ పాలనలో ప్రజలు నానా కష్టాలు పడుతున్నారని,వాళ్లకు కూల్చడమే తప్పా నిర్మించడం తెలియదని వాపోయారు.ఇప్పటికైనా భవిష్యత్తులో అందరం కలిసిమెలిసి పార్టీలకు అతీతంగా పీర్జాదిగూడ నగర ప్రజలకు మెరుగైన పాలన అందించే విదంగా ఉందామని కోరారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు కౌడె పోచయ్య,హరిశంకర్ రెడ్డి,మదుసూదన్ రెడ్డి,అనంత రెడ్డి,బచ్చ రాజు,కొల్తూరి మహేష్,బీఆర్ఎస్ పార్టీ నగర ప్రదాన కార్యదర్శి రఘువర్దన్ రెడ్డి,నాయకులు లేతాకుల రఘుపతి రెడ్డి,మనోరంజన్ రెడ్డి,మహిళ అద్యక్షురాలు నిర్మల తదితరులు పాల్గొన్నారు.

# ఆక్రమణలు, కబ్జాలను ఉపేక్షించేది లేదు



**-ప్రభుత్వ స్థలాల కబ్జాపై ఎమ్మెల్యే దగ్గుపాటి సీరియస్**

**-వెంటనే నోటీసులు ఇవ్వాలని అధికారులకు ఆదేశం**

**-ఎన్టీఆర్ మార్గ్, సెంట్రల్ పార్క్ ను పరిశీలించిన ఎమ్మెల్యే దగ్గుపాటి**

**త్వరలోనే ఎన్టీఆర్ మార్గ్ రహదారికి పరిష్కారం చూపిస్తాం**



అనంతపురం ప్రతినిధి జులై 9 క్విక్ టుడే న్యూస్ : అనంతపురం నగరంలో ప్రభుత్వ స్థలాల కబ్జాల పై ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ సీరియస్ అయ్యారు. మంగళవారం ఉదయం నగరంలోని ఎన్టీయార్ మార్గ్ రోడ్డు, సెంట్రల్ పార్క్ స్థలాన్ని ఆయన స్థానిక టీడీపీ నాయకులు, మున్సిపల్ అధికారులతో కలసి పరిశీలించారు. ఎన్టీఆర్ మార్గ్ లో సుమారు 15ఏళ్లుగా ఉన్న సమస్యపై ఆరా తీశారు. స్థలం యజమానులతో మాట్లాడారు. అలాగే సెంట్రల్ పార్క్ స్థలం మ్యాప్ పరిశీలించారు. గతంలో ఎంత ఉంది..ఇప్పుడు ఎంత మేర స్థలం కబ్జాకు గురైందన్నది తెలుసుకున్నారు. ఈ సందర్భంగా దగ్గుపాటి ప్రసాద్ మాట్లాడుతూ గతంలో 7ఎకరాలకు వరకు సెంట్రల్ పార్క్ స్థలంలో 3ఎకరాలు కబ్జాకు గురైందన్నారు. ఇందులో వైసీపీ నాయకుల ప్రమేయం ఉన్నట్టు తెలుస్తోందని.. ఇక్కడ ఎవరు కబ్జా చేసినా ఉపేక్షించమన్నారు. వెంటనే నోటీసులు ఇవ్వాలని టౌన్ ప్లానింగ్ విభాగానికి ఆదేశాలు ఇచ్చినట్టు చెప్పారు. మరోవైపు చాలా ఏళ్లుగా పెండింగ్ లో ఉన్న ఎన్టీఆర్ మార్గ్ స్థల వివాదానికి త్వరలోనే ముగింపు పలుకుతామన్నారు. కేవలం 30సెంట్ల స్థల వివాదం ఉందని.. స్థల యజమానులకు తగిన పరిహారం ఇప్పించి.. సమస్యకు పరిష్కారం చూపిస్తామన్నారు. పాతూరు మీదుగా ఉన్న ట్రాఫిక్ సమస్యకు ముగింపు పలుకుతామన్నారు. మరోవైపు నగరంలో ఎవరైనా ప్రభుత్వ లేదా నగర పాలక సంస్థ స్థలాల్ని ఆక్రమించారని తమ దృష్టికి తీసుకువస్తే వెంటనే వాటికి నోటీసులు ఇప్పిస్తామని.. ప్రభుత్వ స్థలాలకు ఫెన్సింగ్ ఏర్పాటు చేస్తామన్నారు. ఆక్రమణల వెనుక ఎంతటి వారున్నా ఉపేక్షించమని ఎమ్మెల్యే దగ్గుపాటి హెచ్చరిక జారీ చేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి, అర్బన్ బ్యాంక్ చైర్మన్ జె.ఎల్. మురళి, రాష్ట్ర కార్యదర్శులు బుగ్గయ్య చౌదరి, రాయల్ మురళి, టిడిపి రాష్ట్ర నాయకుడు గంగారామ్, టిఎన్టియుసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుంచెపు వెంకటేష్, టిఎన్టియుసి జిల్లా అధ్యక్షుడు పోతుల లక్ష్మీ నరసింహులు, నగర అధ్యక్షుడు మారుతి కుమార్ గౌడ్, ప్రధాన కార్యదర్శి ముక్తీయార్, కార్పొరేటర్ బాబా ఫక్రుద్దీన్, మాజీ కార్పొరేటర్లు గుర్రం నాగభూషణ, సరిపూటి రమణ, పావురాల శేఖర్, రంగాచారి, మైనార్టీ సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి ఫిరోజ్ అహ్మద్, తెలుగు యువత రాష్ట్ర అధికార ప్రతినిధి లక్ష్మీ నరసింహ, అర్బన్ బ్యాంక్ డైరెక్టర్ కృష్ణకుమార్, టిడిపి నాయకులు కాయగూరల శ్రీధర్, సుంకన్న, కుళ్లాయప్ప, టిడిపి నాయకులు, కార్యకర్తలు, మున్సిపల్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే దగ్గుపాటి చొరవ అభినందనీయం.. జె.ఎల్.మురళీ

ఎమ్మెల్యే అయిన తర్వాత దగ్గుపాటి ప్రసాద్ మా ప్రాంతానికి రావడం సంతోషంగా ఉందని టౌన్ బ్యాంక్ ఛైర్మన్ జె.ఎల్.మురళీ అన్నారు. ఎన్టీఆర్ మార్గ్ తో పాటు వేణుగోపాల్ నగర్ లో బస్టాండ్ కు వెళ్లే మార్గాల్లో స్థల వివాదం గత కొన్నేళ్లుగా ఉందన్నారు. ఎమ్మెల్యే దగ్గుపాటి యజమానులతో మాట్లాడి.. వాటిని పరిష్కరించే దిశగా అడుగులు వేయడం సంతోషంగా ఉందన్నారు. ఈ సమస్య పరిష్కారం అయితే పాతూరులో ట్రాఫిక్ కి ఇబ్బంది ఉండదని..అలాగే బస్టాండ్ కు నేరుగా వాహనాలు వెళ్లవచ్చన్నారు. మరోవైపు స్థలాల కబ్జా లపై కూడా ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ చర్యలకు ఆదేశించడం హర్షించదగ్గ పరిణామం అన్నారు.

# జడ్పీ ఛైర్ పర్సన్ తీరుపై ఎమ్మెల్యే దగ్గుపాటి అసహనం



**-ప్రజా సమస్యల పై చర్చించాలంటూ డిమాండ్**

**-ప్రభుత్వాసుపత్రికి ఇచ్చే బడ్జెట్ పెంచండి**

**-అది ఉమ్మడి జిల్లా ప్రజలందరికీ ఉపయోగపడే అంశం**

**-జడ్పీ సర్వ సభ్య సమావేశంలో ఎమ్మెల్యే దగ్గుపాటి విజ్ఞప్తి**



**అనంతపురం ప్రతినిధి జులై 9 క్విక్ టుడే న్యూస్ :** కూటమి ప్రభుత్వం ఏర్పడిన తరువాత జరిగిన తొలి జడ్పీ సర్వ సభ్య సమావేశంలో ఎమ్మెల్యే దగ్గుపాటి జడ్పీ ఛైర్ పర్సన్ బోయ గిరిజమ్మ తీరుపై తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. ప్రజా సమస్యలు చర్చించకుండా అధికారులు, మీరు ఒకరి పై ఒకరు నిందలు వేసుకుంటున్నారని ఆయన అన్నారు. ముందుగా తొలిసారిగా జడ్పీకి వస్తున్న నేపథ్యంలో అంబేద్కర్, ఎన్టీఆర్ విగ్రహాలకు, అనంతపురం,హిందూపురం పార్లమెంట్ సభ్యులు అంబికా లక్ష్మీనారాయణ, బి.కె.పార్థసారథి, సహచర శాసనసభ్యులు కాల్వ శ్రీనివాసులు, ఎమ్మెస్ రాజు, అమిలినేని సురేంద్రబాబు, పల్లె సింధూర రెడ్డి లతో కలిసి ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ నివాళులర్పించారు. అనంతరం మిగిలిన ఎమ్మెల్యేలతో కలసి సమావేశానికి హాజరయ్యారు. సమావేశంలో దగ్గుపాటి మాట్లాడుతూ ప్రభుత్వాసుపత్రికి తక్కువ బడ్జెట్ విడుదల చేస్తున్నారని.. జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. ఒక్క సర్వజనాసుపత్రికి రోజుకు 12వందల నుంచి 14వందల వరకు పేషెంట్లు వస్తున్నారని.. దీనికి తోడు సూపర్ స్పెషాల్టీ ఆసుపత్రి సేవలు కూడా ప్రారంభమయ్యాన్నారు. అయితే ప్రస్తుతం నాలుగైదు వందల మందికి సరిపడా బడ్జెట్ మాత్రమే విడుదల చేస్తున్నారని దీనిని పెంచాలన్నారు. అలాగే ఆసుపత్రిలో మెరుగైన సౌకర్యాలు కల్పించాలన్నారు. దీనిపై జిల్లా కలెక్టర్ స్పందిస్తూ.. ఎంపీ, ఎమ్మెల్యే ఆసుపత్రికి వెళ్లినప్పుడు చాలా సమస్యలు తమ దృష్టికి వచ్చాయన్నారు. వాటన్నింటినీ త్వరలోనే పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. మరోవైపు జిల్లాలో చాలా ప్రజా సమస్యలు ఉండగా.. సమావేశంలో అధికారులు, జడ్పీ ఛైర్ పర్సన్ ఒకరిపై ఒకరు నిందలు వేసుకుంటూ చర్చ సరిగా సాగడం లేదని దగ్గుపాటి అన్నారు. గత ఐదేళ్లలో ఉమ్మడి జిల్లాలో ఏ అభివృద్ధి పనులు చేశారో చెప్పాలన్న దగ్గుపాటి డిమాండ్ చేశారు. అధికారులు, జడ్పీ ఛైర్ పర్సన్ ప్రజా సమస్యలపై చర్చలు జరపాలని ఆయన సూచించారు. దగ్గుపాటి చేసిన వ్యాఖ్యలు మరికొందరు జడ్పీటీసీలు మద్దతు పలికారు. ముందు ప్రజా సమస్యలు చర్చించాలని డిమాండ్ చేశారు.

# జిల్లా అభివృద్ధికి కలిసికట్టుగా నడుద్దాం

**ఎన్డీఏ కూటమి ప్రభుత్వం ఇచ్చే సూచనలు, సలహాలు తీసుకుంటాం**

**ఉమ్మడి జిల్లాలో జడ్పీ ద్వారా అభివృద్ధి పనులు చేపడతాం**

**జడ్పీ ఛైర్ పర్సన్ బోయ గిరిజమ్మ**

**జిల్లా ప్రజా పరిషత్ సాధారణ సర్వసభ్య సమావేశంలో సమస్యలు లేవనెత్తిన సభ్యులు**



**అనంతపురం ప్రతినిధి జులై 9 క్విక్ టుడే న్యూస్ :** ఎన్డీఏ కూటమి ప్రభుత్వం ఇచ్చే సూచనలు, సలహాలు, సహకారాలు తీసుకొని ఉమ్మడి జిల్లాలో జిల్లా ప్రజా పరిషత్ ద్వారా అభివృద్ధి పనులు చేపట్టడం జరుగుతుందని జడ్పీ ఛైర్ పర్సన్ బోయ గిరిజమ్మ పేర్కొన్నారు. అనంతపురం నగరంలోని జిల్లా ప్రజా పరిషత్ కార్యాలయంలో ఉన్న సమావేశ మందిరంలో మంగళవారం జడ్పి సాధారణ సర్వసభ్య సమావేశం నిర్వహించారు. జడ్పి ఛైర్ పర్సన్ బోయ గిరిజమ్మ అధ్యక్షతన నిర్వహించిన ఈ సమావేశంలో అనంతపురం, హిందూపురం పార్లమెంట్ సభ్యులు అంబికా లక్ష్మీనారాయణ, పార్థసారథి, ఉమ్మడి జిల్లాల ఎమ్మెల్యేలు కాలవ శ్రీనివాసులు, గుమ్మనూరు జయరాం, జెసి.అస్మిత్ రెడ్డి, దగ్గుపాటి ప్రసాద్, ఎం.ఎస్.రాజు, పల్లె సింధూర రెడ్డి, అమిలినేని సురేంద్రబాబు, బండారు శ్రావణిశ్రీ, కందికుంట వెంకటప్రసాద్, జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్, శ్రీ సత్యసాయి జిల్లా జాయింట్ కలెక్టర్ అభిషేక్ కుమార్, జిల్లా పరిషత్ సీఈవో వైఖోమ్ నిదియా దేవి, జడ్పి డిప్యూటీ సీఈవో లలితాబాయి, ఉమ్మడి జిల్లాలకు చెందిన వివిధ శాఖల జిల్లా అధికారులు, జడ్పీటీసీలు, ఎంపీపీలు, తదితరులు పాల్గొన్నారు. ముందుగా నూతనంగా ఎన్నికైన పార్లమెంట్ సభ్యులు, శాసనసభ్యులకు జడ్పీ ఛైర్ పర్సన్ బొకేలు అందించి పరిచయ కార్యక్రమం చేసుకున్నారు. అనంతరం ఎంపీలు, ఎమ్మెల్యేలను సభకు పరిచయం చేశారు. ఉమ్మడి జిల్లా అభివృద్ధికి సభ్యులంతా కలిసికట్టుగా పనిచేస్తామన్నారు. ప్రజల సంక్షేమం కోసం కృషి చేయాలన్నారు. జిల్లా పరిషత్ ద్వారా విడుదల చేసిన నిధులు, అన్ని విషయాలపై వివరాలు ప్రజాప్రతినిధులకు తెలియజేయాలన్నారు. జల జీవన్ మిషన్ కింద 20 ఏళ్ల నుంచి ఫిల్టర్ బెడ్స్ మార్చలేదన్నారు. అవినీతి అధికారులపై సస్పెన్షన్ చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లా పరిషత్ ద్వారా అభివృద్ధి పనులు చేసేందుకు అవసరమైన నిధులు విడుదల చేసేందుకు ప్రజాప్రతినిధులు సహకరించాలని కోరారు.

# బొగ్గు బ్లాకుల వేలం వెంటనే నిలిపివేయాలి



**పినపాక జూలై 8, క్విక్ టు డే న్యూస్ :** సింగరేణిలో బొగ్గు బ్లాకుల అమ్మకాన్ని వెనక్కి తీసుకోవాలని ,ప్రవేటీకరణను నిలిపివేయాలని డిమాండ్ చేస్తూ ,.సింగరేణి మణుగూరు జిఎం కార్యాలయం ముందు సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ చేస్తున్నదీక్షలు మూడవ రోజుకు చేరుకున్నాయి. సోమవారం దీక్షలను సిపిఐ మణుగూరు పట్టణ కార్యదర్శి దుర్గ్యాల సుధాకర్ సిపిఐ నాయకులు సందర్శించి సంపూర్ణ మద్దతు ప్రకటించారు. ఈ సందర్భంగా సిపిఐ మణుగూరు పట్టణ కార్యదర్శి దుగ్యాల సుధాకర్ మాట్లాడుతూ బిజెపి ప్రభుత్వం రెండవసారి అధికారంలోకి వచ్చిన తర్వాత 2015 లోనే ఎంఎండిఆర్ (మైన్స్ మినరల్స్ డెవలప్మెంట్ రెగ్యులేటరీ) బిల్లులో మార్పు తెచ్చి బొగ్గు గనుల వేలం వేసి ప్రైవేటు వారికి కట్టబెట్టారని అన్నారు. ఆనాడు రాష్ట్రంలో బిఆర్ఎస్ అధికారంలో ఉండి అన్ని కార్మిక సంఘాలను రాజకీయ పార్టీలతో ఆందోళన కొనసాగిస్తే తాత్కాలికంగా బొగ్గు పనుల వేలంపాటలు నిలిపివేశారని, తిరిగి నేడు మూడోసారి కేంద్రంలో అధికారంలోకి వచ్చిన తర్వాత బోగ్గు బ్లాకుల ప్రవేటీకరణకు పూనుకున్నారని అన్నారు. తెలంగాణకు కొంగుబంగారమైన సింగరేణి సంస్థ మనుగడకు కార్మికుల చేస్తున్న ఆందోళనకు ,సిపిఐ సంపూర్ణ మద్దతు ఉంటుందని అవసరమైతే ప్రత్యక్ష ఆందోళనకు పూనుకుంటామని తెలిపారు. దీక్షా శిబిరంలో గిరిజన సమైక్య రాష్ట్ర ఉపాధ్యక్షులు కుటుంబరావు తోట రమేష్ లు మాట్లాడారు.సందర్శించిన వారిలో సిపిఐ జిల్లా సమితి సభ్యులు ఎస్ కే సర్వర్ కార్యవర్గ సభ్యులు తోట రమేష్ ఆదర్ల రాములు, కన్యబోయిన ప్రసాద్, కొత్తపల్లి సీతారాములు మాజీకార్మికులు ఎండి ఉమర్, రంగు ఆంజనేయులు, తదితరులు పాల్గొని మద్దతు ప్రకటించారు.

# వైద్య సిబ్బంది ప్రజలకు అందుబాటులో ఉండాలి

## మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ గౌతమ్



**మేడ్చల్ కలెక్టరేట్, జూలై 9, (క్విక్ టుడే న్యూస్ ) :** ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో వైద్య సిబ్బంది ప్రజలకు అందుబాటులో ఉండి మరింత సేవలు అందించాలని మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ గౌతమ్ ఆదేశించారు. మంగళవారం రోజున జవహర్ నగర్ లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను తనిఖీ చేశారు. ఆయుష్ విభాగం, ఎమర్జెన్సీ అండ్ డ్రెస్సింగ్, ఇమ్యూ నైజేషన్ ,ఫార్మసీ, ఆపరేషన్ థియేటర్, ఇన్ పేషెంట్ రూమ్ లను కలియతిరిగారు. ఇన్ పేషెంట్ రూమ్ ను పరిశీలించి రిజిస్టర్లను తనిఖీ చేశారు, వైద్య అధికారులు కలెక్టర్ కు వివరించారు. వైద్యాధికారులు అందుబాటులో ఉండి ప్రజలకు మరింత వైద్య సేవలు అందించాలన్నారు. ఎంతమంది షుగర్, బిపి ఇతర వ్యాధులతో ఆరోగ్య కేంద్రానికి వస్తున్నారని డాక్టర్లను అడిగి తెలుసుకున్నారు. ఎంతమందికి షుగర్ బిపి టాబ్లెట్స్ ఇస్తున్నారని, స్టాక్ ఎంత మేరకు అందుబాటులో ఉందని ఆరా తీశారు. అయిపోయిన వెంటనే మందులు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఏఎన్ఎంలు ఆరోగ్య కేంద్రంలో ఉచితంగా బీపీ షుగర్ టాబ్లెట్లు ఇవ్వడం జరుగుతుందని ప్రజలకు తెలియపరిచేలా అవగాహన కల్పించాలన్నారు. ల్యాబ్ లో ఉన్న పరికరాలను వాటి పనితీరును వైద్య సిబ్బంది వివరించారు. ఆరోగ్య కేంద్రంలో కుటుంబ నియంత్ర ఆపరేషన్లు జరుగుతున్నాయా లేదా అని కలెక్టర్ ఆరా తీయడం జరిగింది. అన్ని సౌకర్యాలు అందుబాటులో ఉన్నందున కుటుంబ నియంత్రణ ఆపరేషన్లు జరిపించేందుకు చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు తెలిపారు. వర్షాకాలం నేపథ్యంలో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని కోరారు. పీహెచ్ సీలోనార్మల్ డెలివరీ పెంచాలని అన్నారు. బ్లడ్ టెస్ట్, షుగర్ టెస్ట్ లే కాకుండా మరికొన్ని టెస్ట్ లను చేయడానికి ల్యాబ్ లను ఏర్పాటు చేయాలని డిఎం అండ్ హెచ్వో ను కోరారు . మధ్యాహ్నం రెండు గంటల తర్వాత ఏహెచ్ మల్కాజ్గిరిలో అత్యవసర డెలివరీలు నిర్వహించాలని కలెక్టర్ వైద్యాధికారులను కోరారు. అనంతరం జవహర్ నగర్ లో ఉన్న ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల తనిఖీ చేశారు. అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ ద్వారా చేపడుతున్న నిర్మాణం పనులను అడిగి తెలుసుకున్నారు.10వ తరగతి చదువుకునే విద్యార్థిని విద్యార్థులతో కలెక్టర్ ముచ్చటించారు. టెస్ట్ బుక్స్, నోట్ బుక్స్ ఇవ్వడం జరిగిందా అని అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులను ఏఏ ఆటలంటే ఇష్టమని అడిగారు, విద్యార్థులు క్రికెట్ కబడ్డీ వాలీబాల్ అంటే ఇష్టమని కలెక్టర్కు తెలియజేశారు. విద్యార్థినీ విద్యార్థులకు మంచి చదువులు చదువుకొని







తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకొని రావాలని పిల్లలకు హితబోధ చేశారు. డిజిటల్ బోర్డు ద్వారా విద్యా బోధన జరుగుతుందని ఉపాధ్యాయులు కలెక్టర్ కు వివరించారు. ప్రభుత్వ పాఠశాలలో చదువుకునే విద్యార్థిని విద్యార్థులకు ఆహ్లాదకరమైన వాతావరణంలో విద్యా బోధనలు అందించాలని ఉపాధ్యాయులను కోరారు. పాఠశాలల్లో డైనింగ్ హాల్ , త్రాగునీరు, వాష్ ఏరియా, లాంటి మౌలిక సదుపాయాలు అందుబాటులో ఉండేలా చూడాలని సంబంధిత అధికారులకు సూచించారు. అనంతరం కలెక్టర్ జవహర్ నగర్ లోనీ ప్రభుత్వ భూములను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ శాంతి కోటేష్ గౌడ్, జిల్లా వైద్యాధికారి రఘునాథ స్వామి, జిల్లా విద్యాశాఖ అధికారి విజయకుమారి, డి డబ్ల్యుఓ కృష్ణారెడ్డి, ఎమ్మార్వో సుచరిత సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# సర్వం రసాభాస

### కమిషనర్ రాజీనామా చేయాలంటూ కాంగ్రెస్ కార్పొరేటర్ల ఆందోళన

### సీలింగ్ భూముల కబ్జాలపై సమాధానం చెప్పాలంటూ నిలదీత

### పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ సర్వసభ్య సమావేశం వాయిదా



పీర్జాదిగూడ, జూలై 9, (క్విక్ టుడే న్యూస్) : మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాలోని పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ సర్వసభ్య సమావేశం మంగళవారం రసాభాసగా మారింది. కమిషనర్ త్రిలేశ్వరరావు తీరుపై కాంగ్రెస్ కార్పొరేటర్లు ఆగ్రహం వ్యక్తం చేస్తూ ఆందోళనకు దిగారు. ఉదయం 10.30 గంటలకు సర్వసభ్య సమావేశం ఉండగా తమను అవమానపరుస్తూ 12 గంటలకు ఎంపీ, ఎమ్మెల్యేల కోసం ఆపారని మండిపడ్డారు. 11 గంటలకు వనమహోత్సవ కార్యక్రమం ఉండగా గంట ఆలస్యం చేశారని, కాంగ్రెస్ కార్పొరేటర్లను ఎందుకు పిలువలేదని ప్రశ్నించారు. కాంగ్రెస్ కార్పొరేటర్లను అవమానించిన కమిషనర్ త్రిలేశ్వరావు వెంటనే రాజీనామా చేసి వెళ్లిపోవాలని డిప్యూటీ మేయర్ కుర్ర శివకుమార్ సమక్షంలో కమిషనర్ కార్యాలయం ముందు ఆందోళనకు దిగారు. అనంతరం కమిషనర్ వారికి సర్ది చెప్పి సమావేశానికి తీసుకుల్లారు. అయినా శాంతించని కాంగ్రెస్ కార్పొరేటర్లు సత్యనారాయణపురం, సాయి ఐశ్వర్య కాలనీల్లో సీలింగ్ భూముల కబ్జాలపై సమాధానం చెప్పాలంటూ పట్టుబట్టారు. అప్పటి వరకు సమావేశం నిర్వహించరాదని మొండికేశారు. ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి వారిని సర్దిచెప్పే ప్రయత్నం చేసినా వినకపోవడంతో అక్కడి నుంచి ఎంపీ, ఎమ్మెల్యేలు వెళ్లిపోయారు. దీంతో సర్వసభ్య ఆందోళన మధ్య సమావేశం వాయిదా పడింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ కార్పొరేటర్లు కుర్ర శాలినీ శ్రీకాంత్‌గౌడ్, సుభాష్ నాయక్, మహేశ్ తదితరులు పాల్గొన్నారు.



## రైతు సంఘం జిల్లా

# నూతన కమిటి ఎన్నిక

### అధ్యక్షులుగా చంద్ర నరేంద్ర

### కార్యదర్శిగా విశ్వనాధం

### 21మందితో కార్యవర్గం 38 మంది

### కౌన్సిల్ సభ్యులతో కమిటీ ఏర్పాటు





**భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో, జూలై 9, (క్విక్ టుడే):** ఏఐకెఎస్ అనుబంధ తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం జిల్లా నూతన కమిటి ఎన్నికైంది. ఇటీవల దుమ్ముగూడెం మండలం గంగోలు గ్రామంలో జరిగిన సంఘం ద్వితీయ మహాసభలో ఎన్నికైన 59 మందితో ఏర్పాటైన నూతన కౌన్సిల్ సభ్యులు మంగళవారం సిపిఐ జిల్లా కార్యాలయం శేషగిరిభవన్‌లో జరిగిన సమావేశంలో నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఆమోదించారు. గౌరవ అధ్యక్షులుగా ఏపూరి బ్రహ్మం (ఇల్లందు), సరెడ్డి పుల్లారెడ్డి (మణుగూరు), అధ్యక్షులుగా చంద్ర నరేంద్ర కుమా ్(జులూరుపాడు), జిల్లా కార్యదర్శిగా ముత్యాల విశ్వనాధం (పాల్వంచ), ఆర్గనైజింగ్ కార్యదదర్శు లుగా సలిగంటి శ్రీనివాసరావు (చుంచుపల్లి), చిరుమామిళ్ల వెంకటేశ్వరరావు (సుజాతనగర్), ఉపాధ్యక్షులుగా తాళ్లూరి పాపారావు (సుజాతనగర్), మంగి వీరయ్య (మణుగూరు), ఆంద్రు వామనరావు(చర్ల), పరమ ఇమ్మానియల్(ఆళ్ళపల్లి), వాడే లక్ష్మి (పాల్వంచ), సాల్వ రవికుమార్ (అశ్వారావుపేట), సపావట్ రవి, (లక్ష్మీదేవిపల్లి), సహాయ కార్యదర్శులుగా చంద్రగిరి శ్రీనివాసరావు, కొమారి హన్మంతరావు (సుజాతనగర్), గుగులోత్ రాంచందర్ (టేకులపల్లి), బూల్లోజు వేణు (దుమ్ముగూడెం), పాండవుల బిక్షం (బూర్గంపాడు), నరాటి రమేష్(ములకలపల్లి), యాస రోశయ్య (జూలూరుపాడు), కోశాధికారిగా పద్దం విజయలక్ష్మి (దమ్మపేట)లతోపాటు మరో 59మందిని కార్యవర్గ సభ్యులుగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన అధ్యక్ష, కార్యదర్శులు చంద్ర నరేంద్ర కుమార్, ముత్యాల విశ్వనాధం మాట్లాడుతూ రైతాంగం ఎదుర్కొంటున్న సమస్యలపై స్పందించి వాటి పరిష్కారం కోసం ఉద్యమాల ద్వారా ప్రభుత్వాలను నిలదీసే సంఘం ఏఐకెఎస్, తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం మాత్రమేనన్నారు. పంటలకు గిట్టుబాటు ధర రైతు బందు పథకం డాక్టర్ స్వామినాధాన్ కమిటి సిఫారసుల అమలు పోడు భూములకు పట్టాలు సబ్సీడీ ఎరువులు విత్తనాలు రుణాలు రుణాల మాఫీ కోసం ఉద్యమాలను నిర్మిస్తామని తద్వారా జిల్లాలో సంఘాన్ని బలోపేతం చేస్తామని తెలిపారు. సీతారామ ప్రాజెక్టు డిజైన్ మార్చి జిల్లా రైతాంగానికి సాగు నీరు అందించే విధంగా ప్రభుత్వంపై వత్తిడి తెస్తామని స్పష్టం చేశారు. కార్యక్రమంలో రైతు సంఘం సభ్యులు పాల్గొన్నారు.

## వనమహోత్సవం కార్యక్రమంలో పాల్గొన్న ఎంపీ, ఎమ్మెల్యేలు

**పీర్జాదిగూడ, జూలై 9, క్విక్ టుడే న్యూస్ :** మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని సెట్విన్ శిక్షణా సంస్థ ఆవరణలో మంగళవారం వనమహోత్సవ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమాని ముఖ్య అతిథులుగా మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్, మేడ్చల్ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి హాజరయ్యి మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో పీర్జాదిగూడ మేయర్ జక్క వెంకట్‌రెడ్డి, కమిషనర్ త్రిలేశ్వరరావు, కార్పొరేటర్లు కౌడె పోచయ్య, హరిశంకర్ రెడ్డి, మధుసూదన్ రెడ్డి, అనంతరెడ్డి, బచ్చ రాజు, కొల్తూరి మహేశ్, సెట్విన్ శిక్షణా సంస్థ శిక్షణా సిబ్బంది, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



